## పోలీస్ కమిషనర్‌తో భేటి అయిన
## సి. ఐ .ఎస్.ఎఫ్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ నందన్



2లో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 31, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

- పంటలు చేతికందిన , జాడ లేని కొనుగోలు కేంద్రాలు
- అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్న దళారులు
- దళారులు, రైస్‌మిల్లర్‌లు సిండికేట్ తో తీవ్రంగా నష్టపోతున్నామంటున్న రైతులు
- గత్యంతరం లేక దళారులకు అమ్ముకుంటున్న రైతులు



## దాన్యం కొనుగోళ్లలో
# దళారుల దందా

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** దాన్యం కల్లాలో దళారులు రాజ్యమేలుతున్నారు.ఆరుగాలం కష్టించి పంట పండిచిన రైతన్నను దళారులు,రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారి నిలువు దోపిడీ చేస్తున్నారు.ఆర్ధిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్న రైతులు, దళారుల చేతికి చిక్కి నిలువునా మునిగిపోతున్నారు. వరికోతలు మొదలై సుమారు 20 రోజులు కావస్తున్నా ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవటంతో అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్న సిండికేట్ మాఫియా దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకునే పనిలో పడిపోయారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.వాతావరణంలో అనూహ్య మార్పులు వస్తుండటంతో రైతులు కల్లాలో దాన్యాన్ని నిల్వ చెయ్యటానికి మొగ్గు చూపటం లేదని, వరి కోతలు ప్రారంభంలో బస్తా సన్న రకం దాన్యానికి రూ. 1800 నుండి 1900 వరకు ధర పలికిందని , కాని దళారులు, రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారటంతో

2వ పేజీలో...

### తెలంగాణ విద్యారణ్య హైస్కూల్‌లో
## గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



డా" శీలంస్ ఎడ్యుకేషనల్ సొసైటీ తెలంగాణ విద్యారణ్య హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ :** ఖమ్మం నగరంలో ముస్తఫా నగర్ డా" శీలంస్ ఎడ్యుకేషనల్ సొసైటీ తెలంగాణ విద్యారణ్య హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి . స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కె.ఆఫ్జాల్ పాషా మరియు కరస్పాండెంట్ శ్రీమతి శీలం శ్రీవిద్య వారి ఆధ్వర్యంలో లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా డా" శీలమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శీలం పాపారావు , మాజీ కార్పొరేటర్ మండదపు మనోహర్ , శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ , ప్రముఖ అడ్వకేట్ కొల్లిపాక శ్రీదేవి , సిటీ కేబుల్ వ్యవస్థాపకులు టీ .రామకృష్ణ , డాక్టర్ షేక్ ఏడుకొండలు , సొసైటీ వైస్ చైర్మన్ శీలం నాగరాజు లు పాల్గొని

2వ పేజీలో...

## పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన










**ఖమ్మం సూర్య బ్యూరో/పాలేరు :** పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 59వ డివిజన్ దానవాయిగూడెంలో జరిగిన రామాలయ శంకుస్థాపనలో, ఒకటవ డివిజన్ అంకమ్మతల్లి దేవాలయ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం నగరంలోని ఉషాహారి కన్వెన్షన్ లో జరిగిన ఓణీల అలంకరణ, ధంసలాపురం, ఎస్ఆర్ కన్వెన్షన్, ఎం.ఎస్ కన్వెన్షన్, రఘునాథపాలెం మండలం పుఠాణితండాలో, కూసుమంచి మండలం పాలేరులో జరిగిన వివాహా వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

## తెలంగాణ విద్యారణ్య హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





మొదటి పేజీ తరువాయి

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండే పిల్లలకు మంచి గుణాలు అలవాటుపరచి మంచి మార్గంలో నడిపించాలని , సెల్ ఫోన్లకు మరియు టీవీలకు దూరంగా ఉంచాలని అలాగే పిల్లలకు విద్యపై మక్కువ కలిగే విధంగా తల్లిదండ్రులు చూడాలని సూచించారు . పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి విద్య అని తెలియజేశారు .ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఏకడమిక్ ఎక్సలెన్సీ అవార్డులు , గోల్డ్ మెడల్స్ , ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది . ఈకార్యక్రమంలో లో స్కూల్ టీచర్స్ , సిబ్బంది మరియు పేరెంట్స్ పాల్గొన్నారు .

## పోలీస్ కమిషనర్ తో బేటి అయిన సి. ఐ .ఎస్.ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నందన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతలపై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ముందుగా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న సి.ఐ.ఎస్.ఎఫ్ సౌత్ జోన్ -2 డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ యం. నందన్ ని ఆహ్వానం పలుకుతూ...పుష్పగుచ్ఛాన్ని పోలీస్ కమిషనర్ అందజేశారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహం పై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా బేటి అయినట్లు పేర్కొన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని సరిహద్దు ప్రాంతాల్లో ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మద్యం, నగదు, మాధకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, సరిహద్దు మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో పకడ్భందీగా తనిఖీలు, ఇరు రాష్ట్రల సరిహద్దు పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తూ ప్రశాంత వాతావరణ కల్పిస్తూ.. ఎన్నికల బందోబస్తు విజయవంతం చేస్తామని అన్నారు.ఇప్పటికే మూడు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరకున్నాయని, రానున్న రోజుల్లో బలగాల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసులు నమోదైన వారు ప్రస్తుతం ఎక్కడున్నారు, వారి కదలికలపై దృష్టి సారించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తీరు మారకుండా వ్యవహరించే వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్ కుమార్ మౌర్య, డిప్యూటీ కమాండెంట్ మాల్కిత్ సింగ్ పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోళ్ళలో దళారుల రాజ్యం

మొదటి పేజీ తరువాయి

ప్రస్థుతం రూ.1500 కు తగ్గిందని రైతులు వాపోతున్నారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వకపోవటంతో దళారులు రంగప్రవేశం చేసి ధరను అమాంతం దించేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సీజన్‌లో బీపీటీ ధాన్యంను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కొ నుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడంతో యాసంగి సీజన్‌లో అదే స్థాయిలో కొనుగోళ్లు ఉంటాయని కర్షకులు బీ పీటీ తరహాలో సన్నరకంను సాగుచేశారు. యా సంగి సాగు నాట్లు వేసిన అనంతరం ధాన్యంను కొనుగోలు చేయలేమని ప్రభుత్వం చేతులెత్తేసి నేటికి కొనుగోలు కేంద్రా ల ఏర్పాటుపై స్పష్టత ఇవ్వకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

**దళారుల రంగ ప్రవేశం**

పంటలు చేతికి రావడం.. కొనుగోలు కేంద్రాల జాడ లేకపోవడంతో దళారుల రాజ్యం మళ్లీ తెరపైకి వచ్చింది. దీం తో దళారులు రైస్‌మిల్లర్‌లు సిండికేట్‌గా మారి ఇష్టారాజ్యం గా వరి ధాన్యం కొనుగోళ్లకు సిద్ధమయ్యారు. కోతకొచ్చిన పం టను రైతులు గత్యంతరం లేక దళారుల చేతికి అందించాల్సి న దుస్థితి నెలకొంది. గత సీజన్‌లో సన్నరకంకు కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాలుకు రూ.1,850లకు కొనుగోలు చే యగా.. ప్రతీ గింజకు రైతు శ్రమకు ఫలితం దక్కిందని, ప్రస్తుతం ధాన్యం విక్రయాలపై స్పష్టత లేకపోవడంతో ద ళారుల ధరే అన్న దాతలకు దిక్కుగా మారింది. ఫలితంగా గత సీజన్‌తో పోల్చితే క్వింటాలు ధాన్యంపై రూ.500 రైతులి నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికితోడు వరికోత యంత్రాలకు మునుపెన్నడూ లేని విధంగా డిమాండ్ పెరిగటం . పెరిగిన డీజిల్ ధరలను సాకుగా చూపుతూ యంత్రాల యజమానులు గంటకు రూ.2,500 చొప్పున డిమాండ్ పద్ధతి లో దండుకుంటున్నారు. దీంతో ఒక ఎకరాకు గంటన్నర వ్య వధిలో రూ.4వేలు చెల్లించాల్సిన పరిస్థితి అయిందని. కోసిన ధా న్యంను పొలం నుంచి రోడ్డుకు చేరవేతకు ఒక్కో ట్రాక్టర్ ట్రి ప్పునకు రూ.500 చెల్లించాల్సి వస్తోందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, ఆరుగాలంశ్రమించి సాగు చేసిన రైతులను ఆదుకోవాలని ,లేకుంటే అప్పులపాలవుతామంటున్నారు. వ్యవసాయ శాఖాదికారిని దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వివరణ కోరగా ఏప్రియల్ 1 నుండి దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారని, మరో రెండు రోజులలో సోసైటీ, ఐ.కే.పి ల ఆద్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

## విద్యుత్ అంతరాయం

**సత్తుపల్లి టౌన్, మార్చి 30, సూర్య న్యూస్ :** పట్టణ పరిధిలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 33/11కేవీ సబ్ స్టేషన్ పరిదిలో ఫీడర్ మెయింటెనెన్స్ నిమిత్తం కళా భారతి రోడ్, అంబేద్కర్ నగర్,కల్పతరువు రోడ్, అవని వెంచర్, లలిత కుమారి ఆసుపత్రి రోడ్ ,జూపల్లి హాస్పిటల్ రోడ్,, మహాత్మా గాంధీ రోడ్,రామాలయం రోడ్ పరిధిలో అంతరాయం కలుగుతుంది వినియోగదారులు సహకరించ గలరని ఏ ఈ శరత్ కోరారు.

## బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విస్తృత ప్రచారం



**పలు కార్యక్రమాలకు హాజరు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నగరంలో విస్తృతంగా పర్యటించారు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం పట్టణంలోని అనుముల లింగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన దళిత మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కోటమర్తి వెంకట్ సోదరుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, దుద్దుకూరి, వెంకటేశ్వర్లు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.59వ డివిజన్ దానవాయిగూడెం లో నూతనంగా నిర్మాణం చేయనున్న శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థాన శంకుస్థాపన కార్యక్రమంలో శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఖమ్మం భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , దొంగల సత్యనారాయణ, దుద్దుకురి వెంకటేశ్వర్లు జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి అనంత ఉపేందర్, నాగేశ్వరరావు, డివిజన్ రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంలో గల యాదవ కమ్యూనిటీహాల్ లో జరిగిన బీజేపీ అర్బన్ టౌన్ జనరల్ సెక్రటరీ ఏపూరి నాగేశ్వర్ రావు సోదరుడి కూతురి వివాహం లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఖమ్మం పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ ఐడిఏ కొండాయి గూడెంలో శ్రీ అంకమ్మ ,శ్రీ మహాలక్ష్మమ్మ ,శ్రీమద్ది రావమ్మ , శ్రీ ముత్యలమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీర్వాదం పొందారు. శ్రీరామగిరి ప్రాంత రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్,ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అనంత ఉపేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, గజ్జల శ్రీనివాస్,డికొండ శ్యామ్ సుందర్,తదితరులు పాల్గొన్నారు. 8వ డివిజన్ బాలపేటలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా కృష్ణ రాథోడ్ ని వారి స్వగృహంలో ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కలిశారు. ఈ సందర్భంగా తనను కల్సిన స్థానిక గిరిజన రైతులతో మాట్లాడారు. వారి భూసమస్యలను తెల్సుకుని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.











## పోలింగ్ తేదిన అత్యవసర విధులు నిర్వహించే వారికి

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి



### – వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయి కోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరం, ఓటరు జాబితాలో పార్ట్ %ద% సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ మొదలగు వివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించు కోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్. ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందని, ఫారం 7ఏ ను సీ.ఈ.ఓ కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే 1, 2024 వరకు రిటర్నింగ్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ లను ప్రింట్ చేయాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన రవాణా సేవలు, మీడియా, విద్యుత్, బిఎస్ఎన్ఎల్ పోస్టల్ టెలిగ్రామ్ ఆర్టీసీ అగ్నిమాపక సేవలు ట్రాఫిక్ పోలీస్, మొదలగు అత్యవసర శాఖల




సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం పై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్ ని అన్నారు. 85 సంవత్సరాల పైబడి పూర్తిగా నడవ లేని సీనియర్ సిటిజెన్లకు, నడవ లేని దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లుకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్ కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఈఓ వినోద్, ఆర్డీఓ గణేష్, ఎస్డిసి రాజేశ్వరి, డీఈఓ సోమశేఖర శర్మ, కలెక్టరేట్ ఏఓ అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నోడల్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

### – జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్






**ఖమ్మం,(సూర్య బ్యూరో):**

ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, వందకు వంద శాతం సక్సెస్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిలో ఓటు హక్కు ఇతర నియోజకవర్గాల్లో ఉంటే, వెంటనే తమ ఓటును ఫారం-8 ద్వారా మార్చుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వివిధ అనుమతుల కోసం దరఖాస్తులు సువిధలో 48 గంటల ముందుగా సమర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఏఆర్ఓ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్ లో అనుమతులకై సింగిల్ విండో కేంద్రం ఏర్పాటుచే యాలన్నారు. ఇవిఎం ల రవాణాకు అవసరం మేరకు 5 డిజిటి వాహనాలు సిద్ధం చేయాలన్నారు. సెగ్మెంట్ల పరిధిలో స్ట్రాంగ్ రూం లు సిద్ధం చేయాలన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తు ప్రణాళిక చేయాలన్నారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి సేకరణకు చర్యలు తీసుకోవాలని, ఇంతవరకు వచ్చిన సామాగ్రి జాబితా, ఇంకనూ రావాల్సిన సామాగ్రి జాబితా సమర్పించాలన్నారు. పోలింగ్ సామాగ్రి లో వెల్ ఫేర్ కిట్ కూడా ఇవ్వాలన్నారు. వచ్చే వారం అంతరాష్ట్ర సమన్వయ సమావేశం చేపట్టనున్నట్లు, అట్టి సమావేశానికి సంబంధిత అధికారులు హాజరవ్వాలన్నారు. అంతరజిల్లా సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాల్లో పిఏ సిస్టం అమర్చాలన్నారు. ఎన్నికల్లో వాడే బస్సులకు జిపిఎస్ పరికరాలు అమర్చులను పూర్తి చేయాలన్నారు. బఫర్ బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదులు వచ్చేలా సి-విజిల్, 1950 నెంబర్లపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎస్వీఈఓ లు యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి, సి-విజిల్ డౌన్లోడ్ లు చేయించాలని, యువతలో చైతన్యం తేవాలని అన్నారు. సువిధలో అనుమతుల విషయమై రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. 5 మహిళా, 1 దివ్యా%శీ%గ, 1 యూత్ ప్రత్యేక పోలింగ్ కేంద్ర ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ మీడియా పై నిఘా పెట్టాలని, ఎన్నికల సంబంధ వదంతులపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలకల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రూట్ మ్యాపులు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ లే అవుట్ల సిద్ధం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల ముద్రణ పూర్తి చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపిఎస్ మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి సెక్యూరిటీ జమేధర్‌ను సన్మానించిన పీవో ప్రహ్లాద

**సత్తుపల్లి టౌన్, మార్చి 30, సూర్య న్యూస్**

జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ లో ఆరు సంవత్సరాలు సెక్యూరిటీ జమేదార్ గా విధులు నిర్వర్తించి శనివారం పదవి విరమణ పొందిన నల్ల శ్రీనివాసరావు దంపతులను ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆస్తులను కాపాడడంలో, తోటి ఉద్యోగులతో శ్రీనివాసరావు ప్రవర్తన తీరును పి.ఓ ప్రశంసించారు. సెక్యూరిటీ సీనియర్ ఇన్స్పెక్టర్ అజాముద్దీన్ పదవి విరమణ పొందిన శ్రీనివాస్ రావు కు జ్ఞాపికను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ దక్షిణామూర్తి, ప్రాజెక్టు మేనేజర్ (ఆపరేషన్) దుర్గాప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, సెక్యూరిటీ జమేదార్ దేవదానం, విజయేందర్,గార్డ్ లు రవీందర్ రెడ్డి, జోసెఫ్ , పి.నారాయణ, కనకయ్య, కె.యస్.వి.వి నారాయణా, అయాజ్, సుధాకర్, బాజిత్, కుమార్, సుభాని, తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

### కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** రానున్న లోకసభ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి వీపీ గౌతమ్ తెలిపారు శనివారం మండల పరిధిలో గాంధీనగర్ కాలనీ పందిళ్ళపల్లి జగన్నాధపురం తిరుమలపురం నామవరం నరసింహపురం లచ్చగూడెం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు ఓటు వినియోగించుకోవటానికి వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి చూసుకోవాలని మండల ఎన్నికల అధికారిని కోరారు ప్రతి పోలింగ్ కేంద్రాలలో మంచినీటి సదుపాయం మెడికల్ కిట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయా డిపార్ట్మెంట్లకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని కోరారు అనంతరం పందిళ్ళపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి మాస్ కాఫీ జరగకుండా చూసుకోవాలని పరీక్షలను ప్రతి విద్యార్థి కష్టపడి చదివి రాయాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఏ రమేష్ బాబు ఎంపీడీవో రామయ్య ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ ఎస్సై ఎస్కే నాగుల్ మీరా ఏవో పల్లెల నాగయ్య ఏపీఎం తిరుమలరావు పంచాయతీ కార్యదర్శులు చారి రాధిక తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రపంచ శాంతి కోసం రన్ ఫర్ జీసస్ క్రైస్తవుల ర్యాలీ





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 30 ఖమ్మం నగరం ప్రపంచ శాంతి కోసం రన్ ఫర్ జీసస్ క్రైస్తవుల ర్యాలీ శనివారం ఉదయం 7 గంటలకు సర్కిల్ వద్ద గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా ఆరాధన టీవీ హైదరాబాద్ వారు దేశ వ్యాప్తంగా జరిగిస్తున్న భాగం లో ఖమ్మం కన్వీనర్ చల్లగుండ్ల రమేష్ బాబు అధ్యక్షత వహించగా ఈ ర్యాలీనీ తుంపాల కృష్ణమోహన్, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, పల్లా రాజశేఖర్ సిఎస్ఐ పీస్ కమిటి ఛైర్మన్, ఏర్పుల ప్రభాకర్, క్రైస్తవ పెద్దలు, జెండా ఊపి ప్రారంభించారు ఖమ్మం పట్టణంలో వున్న అన్నీ సంఘాల క్రైస్తవ నాయకులైన పెద్దలు, మందా సంజీవరావు మహాసేన జిల్లా అధ్యక్షులు, ఐక్య వేదిక అధ్యక్షులు తిమోతి, బిషప్ జాన్ కాంతారావు, వేముల సత్యం, జాకోబ్ జాన్, ఎన్. బాలస్వామి, కే. బాబురావు, అభిషేక్,రవికిరణ్, బి.పాల్, జగన్ , ఐజెక్, సంజీవరావు, పాల్, అదాం తదిరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

### *సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు డిమాండ్*



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** మధిర ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కాంట్రాక్టర్ తో పాటు అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఏరియా హాస్పిటల్ ను ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న కేవలం 8 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నట్లు ఆయన దృష్టికి వచ్చిందన్నారు. జీతం కూడా 8 నెలల నుండి కాంట్రాక్టర్ చెల్లించడం లేదని తెలిందన్నారు. వాస్తవానికి రాష్ట్రంలోని ఏ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల కైనా 15 వేల రూపాయల వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ 3000 పోగా మిగిలిన 12 వేల రూపాయలు జీతాన్ని చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ కాంట్రాక్టర్ చేతివాటం చూపించి మధిరలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు 8000 ఇవ్వటం బాధాకరం అన్నారు . త్వరలో వీరి సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికుల జీతం చాలా తక్కువగా ఉంటుందని వాస్తవానికి కాంట్రాక్ట్ అండ్ ఎబాల్షన్ యాక్ట్ 1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల శాలరీలో బేసిక్ ను కాంట్రాక్టు ఎంప్లాయిస్ కు అన్వయించాలని కానీ ఇక్కడ ఇష్టానుసారం జీతాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. తద్వారా నెలకు 25వేల రూపాయలు రావలసిన వాళ్లు కేవలం 15 వేల రూపాయల మాత్రమే పొందుతున్నారని, మధిర ఏరియా హాస్పిటల్ లో అదికూడా ఇవ్వకపోవడం దారణమన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు రాజు, మోహన్ కుమార్, సతీష్ ,యామిని, సువాసిని, పవిత్ర ,ఫణి కుమార్ పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో సన్మానం

**సత్తుపల్లి టౌన్, మార్చి 30, సూర్య న్యూస్ :** జేవియర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేసి కార్పొరేట్ ఎస్టేట్స్ విభాగానికి బదిలీ అయిన వెంకటాచారి ని ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి నాయకులు మాట్లాడుతూ జేవియర్ ఓపెన్ కాస్ట్ ప్రగతి పథంలో నడవడానికి ఎంతో కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఎర్ర భట్టివిక్రమార్క , క్రాంతి కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ , ఫిట్ సెక్రటరీ రామారావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి, చెన్నకేశవ,ఐవీ రెడ్డి, ఖాజా , కిరణ్ నరేందర్,సురేష్ బాలు ఇతర ఐ ఎన్ టి యు సి నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాఠశాలకు మైక్ వితరణ



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ 1991బి1992 10వ తరగతి పూర్వ విద్యార్థులు 10000 రూపాయలతో మైకు వితరణ చేసినారు. శనివారం సాయంత్రం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు పూర్వ విద్యార్థులు గుండా బాబు , వర్ధబోయిన బాబు, కొంగర చంద్రయ్య, నిమ్మకంటి శీను, మాదినేని నరసింహారావు ఈ మైకు వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కుసుమరాజు రాఘవరావు,ఉపాధ్యాయులు సాగి సుజాత , పొట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలకు మైకు వితరణ చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అన్నారు.

# రాజేశ్వరపురంలో చలివేంద్రం ప్రారంభం




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని రాజేశ్వరపురం లో దండా సీతమ్మ-గోపయ్య మెమోరియల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో శనివారం చలి వేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ...వేసవి లో ప్రజల దాహార్తి ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం చాలా సంతోషం అన్నారు. రాజేశ్వరపురం కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మంచినీటి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజలు చలివేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండా సతీష్, సత్యనారాయణరెడ్డి,షేక్ సొందుమియా,పి.వీరయ్య, నాగరాజు,దండా నరసింహారావు,యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి



**సత్తుపల్లి టౌన్, మార్చి 30, సూర్య న్యూస్ :** ఆసుపత్రిని శుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికులకు 5నెలలు నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని, పియఫ్ లు కూడా అందించాలని డిమాండ్ చేస్తూ శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ కు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ ఒకవైపు పస్తులతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికులకు సకాలంలో జీతాలు రాక కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నాయని వారు ఆరోపించారు, కావున తక్షణమే వారికి జీతాలు చెల్లించాలని ఐ ఎఫ్ టి యు నాయకులు డిమాండ్ చేశారు. అనేకసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి ఫలితం లేదని వారు అన్నారు. తక్షణమే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి రావాల్సిన జీతాలు ఇప్పించి పీఎఫ్ ఈఎస్ఐ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రమేష్, కుమారి, వెంకటరమణ, ప్రశాంత్, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్స్ రికవరీ



### -3టౌన్ కానిస్టేబుల్ ను ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )-జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు .ఈ ఏడాది జనవరి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 1674 ఫిర్యాదులను అందుకోవడం జరిగింది.ఇందులో 964 మొబైల్స్ ను కనిపెట్టడం జరింగిందని తెలిపారు.కనిపెట్టిన వాటిలో ఇప్పటివరకు 483 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు





అప్పగించడం జరిగిందని అన్నారు.మొబైల్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్



ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలిపారు . కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడిన పోగొట్టుకున్న వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్ లను పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో కొత్తగూడెం త్రీ టౌన్ , మణుగూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అధికంగా మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు తిరిగి అందజేసే విదంగా కృషి చేసిన కానిస్టేబుల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి , ఐటి సెల్ సభ్యులు విజయ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని ప్రసిద్ధ వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద శనివారం శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి భక్త బృందం దమ్మపేట వారిచే హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి 51 సారి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం చేయడం వలన అన్ని రకాల శారీరక బాధలు దూరం అవుతాయని, ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలు పెరుగుతాయని, మనోబలం బలహీనంగా ఉన్న ఆత్మవిశ్వాసంతో సంకల్పం లేని వ్యక్తి కూడా హనుమాన్ చాలీసా పారాయణం చేయటం వలన సకల శుభాలు జరుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయ భక్త బృందం సభ్యులు నాగవర్ధనమ్మ, లక్ష్మి, ప్రమీలారాణి, రాజ్యలక్ష్మి, సంతోషలక్ష్మి, కృష్ణవేణి, శ్రీదేవి, కొండయ్య, పోలయ్య, బంధం చెన్నారావు, రమేష్, కోదండ రామాలయ బృందం చిల్లపల్లి వెంకటేశ్వరరావు, బొంకూరి సురేష్, నాగళ్ళ నరసింహ తదితరులు పాల్గొన్నారు.ం

# అనాధ శరణాలయంను సజావుగ నడపండి

### -జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- బూడిదగడ్డ కొత్తగూడెంలో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమాన్ని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకుడు కొమరయ్య ను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన తల్లిదండ్రులను కోల్పోయి మరియు పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. అనంతరం పిల్లలకు అరటి పండ్లు, బిస్కెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, న్యాయవాది మెండు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



# పిహెచ్ సి పి ఆకస్మికంగా తనిఖీ చేసిన జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం







చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా ఆసుపత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం. కంప్యూటర్ గదిని, రక్త పరీక్ష ల్యాబ్, ఫార్మాసిస్టు రూమును, పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడే వైద్యం పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని వారి నుంచి నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్యులు మంచిగా వైద్యం చూస్తున్నారని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు నారాయణ, బాలకృష్ణ, డిఎల్ఓ డాక్టర్ బాలాజీ, డాక్టర్ స్పందన, మండల మెడికల్ ఆఫీసర్ వెంకట ప్రకాష్, శృతి, సిహెచ్ఓ నాగభూషణం, హెడ్ నర్స్ శోభ, ఫార్మాసిస్టు ఎం.లక్ష్మి, పీహెచ్ఎన్ చంద్రకళ, హెల్త్ సూపర్వైజర్ ఇమామ్, ఎల్టి కిరణ్, డి ఈ ఓ ప్రశాంత్, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ స్పెషల్ డ్రైవ్

### - 12 లీటర్ల నాటుసారాయి, 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- రాబోయే లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు నాటుసారాయి, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను అరికట్టుటకు కొత్తగూడెం జిల్లా అబ్కారీ అధికారి జానయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరం చంద్ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో 12 లీటర్ల నాటుసారాయి స్వాధీనం చేసుకొని, నాటుసారాయి తయారీకి వాడే 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు కొత్తగూడెం అబ్కారీ స్టేషన్ సీఐ జయశ్రీ తెలిపారు. రుద్రంపూర్ తండా, రామవరం, చుంచుపల్లి తండా, సర్వారం, కాకర్ల మొదలగు ప్రాంతాలలో జిల్లా టాస్క్ ఫోర్స్, కొత్తగూడెం, పాల్వంచ స్టేషన్ టీమ్స్ సంయుక్త దాడులు చేసి 05 కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఈ తనిఖీల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ సాంబమూర్తి, పాల్వంచ సీఐ ప్రసాద్, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# సమాజంలో గౌరవప్రదంగ జీవించాలి

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి






కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– సమాజంలో ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్స్ గౌరవప్రదంగ జీవించాలని వారి హక్కులు, సంరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వివిధ పరిస్థితిల కారణంగ సెక్స్ వర్కర్ గ మారిన మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగ ఉండాలని తెలిపారు,వారి పట్ల ఎవరు వీక్ష చూపరాదని అన్నారు. ఈ సందర్భంగ ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్య%శీ% ను శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, సెక్యూరిఎన్జీవో రాజేంద్రప్రసాద్, సఖి అడ్మిన్ సుభ శ్రీ, పి ఎల్ వి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

– సంతోషం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–ఈనెల 18వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసాయి. చంద్రుగొండ మండల వ్యాప్తంగా 286 మంది విద్యార్థులకు గాను ఒక్కరు ఇద్దరు మినహా పరీక్షలకు 99 శాతం మంది విద్యార్థులు పరిక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి తమ సిబ్బందితో ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు. వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ అధికారులు, విద్యార్థులకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చూశారు. ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో 10 తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగియటంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సైతం సంతోషం వ్యక్తం చేశారు.

## కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి

– లేబర్ ఆఫీసు ముందు సీఐటీయూ ధర్నా.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవో లను తక్షణమే సవరించి, రూ 26 వేలు గా కనీస వేతనం నిర్ణయం చేయాలని అసిస్టెంట్ లేబర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జాని కి కార్మికుల వ్యక్తిగత దరఖాస్తులను సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం అందించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ గత జనవరి 29 న రాష్ట్ర ప్రభుత్వం 75 షెడ్యూల్ పరిశ్రమల లలో పని చేస్తున్న ఒక కోటి ఇరవై లక్షల మంది కార్మికులకు ఇచ్చిన కనీస వేతనం డ్రాఫ్ట్ పాత సీసాలో కొత్త సారా గా ఉన్నది తప్ప,మరే రకంగానూ కార్మికులకు ఉపయోగపడేది గా లేదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 10 నుండి 30 వ తేదీ వరకు కనీస వేతనం డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఇల్లందు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో పెట్రోల్ బంక్, షాప్ ఎంప్లాయిస్, సెక్యూరిటీ సర్వీసెస్,ఆటోమొబైల్ ఇంజనీరింగ్, సినిమా ఇండస్ట్రీ,ప్రైవేట్ మోటార్ ట్రాన్స్పోర్ట్,ప్రైవేట్ విద్యా సంస్థలు,హాస్పిటల్స్, క్లినిక్లు, సిమెంట్ కాంక్రీట్, పైప్ వ్వర్క్స్,హెూటల్స్ రెస్టారెంట్స్, కాలేజ్ హాస్టల్స్,డొమెస్టిక్ వర్కర్స్, ఆయిల్ మిల్స్,రైస్ మిల్స్ తదితర 20 షెడ్యూల్ పరిశ్రమల లలో పని చేస్తున్న కార్మికుల దగ్గర నుండి వ్యక్తి గత దరఖాస్తులను తీసుకుని,రాష్ట్ర ప్రభుత్వం కి తమ అభ్యంతరాలను తెలియ జేస్తూ, ఇల్లందు అసిస్టెంట్ లేబర్ ఆఫిసర్ కి అందజేసామన్నారు.కార్మికులమైన తమకు పెరుగుతున్న ధరల ప్రకారం కనీస వేతనం రూ 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనం జీఓ లకు వీడీఏ పాయింట్లు కలిపి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త జీవోలను డ్రాఫ్ట్ రూపం లో ఇచ్చిందని అన్నారు.డ్రాఫ్ట్ లో ఉన్న కనీస వేతనం చూస్తే కార్మికుల ప్రయోజనం కంటే,ప్రైవేట్ యాజమాన్యాల ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని ఇచ్చినట్లుగా ఉన్నదని అన్నారు.కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పై కార్మికులు పెద్ద ఎత్తున ఆశలతో ఉన్నారని,కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల ఆశలకు అనుగుణంగా కనీస వేతనం జీవో లను ఇవ్వలేదని అన్నారు.కార్మికులను నుండి వచ్చిన అభ్యంతరాలను, అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే డ్రాఫ్ట్ జీవో లను మార్పు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు,డాక్టర్ ఆక్రైడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని యెడల 75 షెడ్యూల్ పరిశ్రమల కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవ్వుతామని లేబర్ అధికారి దృష్టికి తీసుకు వెళ్లారు.లేబర్ ఆఫీసు అధికారి జాని ని కలిసి కార్మికుల వ్యక్తిగత దరఖాస్తులను అందించిన సీఐటీయూ ఇల్లందు ప్రతినిధి బృందం ,జిల్లా కమిటీ సభ్యులు తాళ్లూరి కృష్ణ అధ్యక్షత వహించారు.ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని లేబర్ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ జాని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం లో కామ నాగరాజు, ప్రేమ్ సింగ్,లక్ష్మణ్ పాసీ, పవన్ పాసి, భద్రు, వెంకన్న, సత్యనారాయణ కోరి, రాజ్ కుమార్, శ్రీను, సుగుణ, జయ, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.




## అన్ని పాఠశాలలలో సెంట్రల్ సిలబస్

– సింగరేణి యాజమాన్యం నిర్ణయం.
ం ఏఐటీయూసీ నేతలు సారయ్య నజీర్ అహ్మద్.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి ఎన్నికలలో తమ ఏఐటీయూసీ సంఘం తరపున ఇచ్చిన హామీ అయిన సింగరేణి అన్ని పాఠశాలలో సెంట్రల్ సిలబస్ ను అమలుపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్న విధంగా నేడు సింగరేణి యాజమాన్యం అన్ని పాఠశాలలో సెంట్రల్ సిలబస్ ను అమలుపరిచేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయించిందని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్ శనివారం తెలిపారు. సింగరేణి ఎన్నికల సమయంలో ఏఐటియుసిని గుర్తింపు సంఘం గా గెలిపిస్తే సింగరేణి సంస్థ నడుపుతున్న పాఠశాలల్లో (సీబీఎస్ఈ) సెంట్రల్ సిలబస్ అమలు చేయించడం ద్వారా కార్మికుల పిల్లలకి మెరుగైన విద్య సదుపాయం అందింప చేస్తామని తద్వారా కార్మికుల పిల్లల చదువులకు వెచ్చిస్తున్న లక్షల రూపాయల ఖర్చుని తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చామని ఆ హామీ నేడు అమలు చేసేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు తెలిపారు. ఏఐటీయూసీ నాయకత్వం వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ యాజమాన్యంతో ఈ విషయంపై చర్చించారన్నారు. ఫలితంగా సింగరేణిలోని అన్ని పాఠశాలల్లో సీబీఎస్ఈ విద్యా విధానాన్ని అమలు చేయడానికి యాజమాన్యం నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ విషయమై యాజమాన్యం కార్మికుల వద్ద నుండి స్టేట్ సిలబస్ లేదా సెంట్రల్ సిలబస్ పైన కార్మికుల అభిప్రాయ సేకరణకు సర్కులర్ జారీ చేసిందన్నారు. కార్మిక సోదరులంతా తమ అభిప్రాయాన్ని కార్మికుల కుటుంబాలకు, పిల్లలకు ఎంతో ఉపయోగకరమైన సెంట్రల్ సిలబస్( సీబీఎస్ఈ) విధానాన్ని అమలు చేయాలని తమ అభిప్రాయాన్ని చెప్పాల్సిందిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మిక సోదరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నదని వారు అన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ



చర్ల , సూర్య (మేజర్ న్యూస్ )–గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శనివారం చర్ల మండలం లోని పూజారి గూడెం, లెనిన్ కాలనీ, సింగాసముద్రం గ్రామాల్లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్లోని 115 మంది నిరు పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణి చేసారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ సంస్థ నిత్యం పేద విద్యార్థులకు నిత్యం సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు పూజారి రాజేశ్వరి, లక్ష్మీ నారాయణ సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి , సతీష్ దే సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, డే కేర్ సెంటర్ సిబ్బంది, గ్రామస్తులు పలువురు పాల్గున్నారు.



# చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)- హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న నియోజకవర్గ ప్రజలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం పరామర్శించారు. అశ్వారావుపేట మండల పరిధిలోని ఒడ్డురంగాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శరత్-మంగ దంపతుల కుమార్తె భానుశ్రీ కంటి సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి భానుశ్రీ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. అదే విధంగా దమ్మపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సీసం రాంబాబు-వెంకటరమణ దంపతుల కుమార్తె నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వైద్యం నిమిత్తం మంజూరైన రూ. 2. 20లక్షల ఎల్ఓసి చెక్కును ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-అశ్వారావుపేట మండలంలో 10వ తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన పరీక్షలు శనివారం 30 న జరిగిన సోషల్ పరీక్షతో పూర్తయ్యాయి. విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో మండలం లో అశ్వారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 741 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖ చర్యలు తీసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యటిస్తూ పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. చివరి రోజున విద్యార్థులు ఉత్సాహంతో పరీక్షకు హాజరయ్యారు. పబ్లిక్ పరీక్షల నుంచి విద్యార్థులకు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ పరీక్ష హాలు నుంచి బయటకు వచ్చారు. హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు ఇంటిబాట పట్టారు. తల్లిదండ్రుల వద్ద విద్యార్థులు తమ సంతోషాన్ని వెల్లబుచ్చారు.

## చిన్న పిల్లల్లో క్షయ వ్యాధి అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వై ప్రభాకర్**

చర్ల , సూర్య (మేజర్ న్యూస్ )- మండల కేంద్రంలోని చర్ల , సత్యనారాయణపురం వైద్య సిబ్బందికి చిన్నపిల్లల్లో క్షయ వ్యాధిని గుర్తించుటకై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాతి డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వై ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు చిన్నపిల్లలకి ముందుగానే క్షయ వ్యాధిని గుర్తించి క్షయ వ్యాధి బారినపడకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. శనివారం మండల పరిధిలోని సత్యనారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల్లో వచ్చే క్షయవ్యాధిపై ఆరోగ్య సిబ్బందికి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు క్షయ వ్యాధి (టీబీ) పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్య నయన, ఐసిడిఎస్ పిఓ చైతన్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఉర్దూ ఘర్ బాధ్యతలు స్వీకరించిన నయీమ్ ఖురేషి.



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం ఉర్దూ ఘర్ నూతన అదక్షులు గా నయీమ్ ఖురేషి , వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మహమూద్ సెక్రటరీ ఎండీ షరీఫ్, కోశాధికారి జావీద్ సతే, శనివారం కొత్తగూడెం ఉర్దూ ఘర్ బాధ్యతలు స్వీకరించారు . గత పూర్వ కమిటీ చైర్మన్ అన్వార్ , యకూబ్, మెంబర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ ఉర్దూ ఘర్ అభివృధి చేసి పేద ప్రజల శుభాకార్యలకు అతి తక్కువ ఖర్చు అనగా మినిమం రెంట్ తో జరుపుకోవటానికి కృషి చేస్తానని పేర్కొన్నారు .త్వరలో ఉర్దూ ఘర్ డైలీ రెంట్ విది విధానాలు ప్రజలకు తెలియ పరస్తానని వివరించారు .ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావు కి, సాబీర్ పాషా కి కృత్జతలు తెలిపారు .

## విద్యుత్ ప్రమాదంలో వ్యక్తి మృతి




బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)-మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లో కరెంట్ షాక్ తగిలి చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి కుమారుడు చెంచలపు శ్రీకాంత్ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం మధ్యాహ్నం సమయంలో తన ఇంట్లో తన తండ్రి చంచలపు వెంకటేశ్వర్లు(48) కరెంట్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స నిమిత్తం దగ్గరలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనపై ఎవరిపై అనుమానం లేదని ప్రమాదవశాత్తు జరిగిందని తెలిపారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు పోలీసులు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్ ఇఅండ్ యం





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి డైరెక్టర్ ఇఅండ్ ఎం డి.సత్యనారాయణరావు శుక్రవారం ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించి రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను, ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ ఇఅండ్ యం డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలోఉపయోగించుకోవాలని, యంత్రాల పని గంటలు పెంచాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో యస్ ఓ టూ డైరెక్టర్ ఇఅండ్ యం కే.వి.రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శివ శంకర్, సేఫ్టీ ఆఫీసర్ రాజు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రులు అంకిత భావంతో పనిచేయాలి

**స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో**

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

చర్ల , సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండలంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ని శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచము అందించి శాలువాతో ఘనంగా సన్మానించి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులు. ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా వారు అంకిత భావంతో పనిచేయాలని, వృత్తికి గౌరవం తేవాలని ప్రజలకు , ప్రభుత్వ అధికారులకు మధ్యలో వారదిగా ఉండి ప్రభుత్వం ద్వారా లభించే పథకాలను ప్రజలకు తెలియచేయడం, అక్రమాలను అరికట్టడంలో మీడియా వారు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ కోదండరామయ్య సీనియర్ రిపోర్టర్ సి ఎల్ నారాయణ (చిన్న) ఎస్ ప్రవీణ్ వి సుదర్శన చారి టి నరేష్ టి రమణ జి అశోక్ ఎస్ నాగేశ్వరరావు జి సత్యనారాయణ సిహెచ్ సతీష్ మండల పార్టీ నాయకులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.



# తిర 'కాసుల' పంచాయతీ...

- ఐదు లక్షల రూపాయల పంచాయతీ తేలాలంటున్న అధికారి.
- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పై దోబూచులు ఆడుతున్న అధికారులు.
- రచ్చకెక్కిన తిర'కాసుల' పంచాయతీ...
- ఏజెన్సీ చట్టాలకు రక్షణ కల్పించాలంటూ పలు ఆదివాసి సంఘాలు.
- పిఓ సార్ ఏజెన్సీలో అక్రమ కట్టడాలపై ఒకసారి చూడండి అంటున్న గిరిజనం.




పినపాక/కరగూడెం సూర్య (మేజర్ న్యూస్) ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు అక్రమంగా నిర్మిస్తున్న పలు రకాల నిర్మాణాలు ఈ ప్రాంతంలో పనిచేసే అధికారులకు కాసులు కురిపిస్తున్నాయనిపిస్తుంది.ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అధికారులు తమ స్వలాభం కోసం గిరిజనేతరులు నిర్మిస్తున్నా అనేక కట్టడాలకు వక్రమార్గాన సహకరిస్తూ లంచాలకు మరుగుతున్నారని ఏజెన్సీ ప్రాంతంలో వినబడతుంది.ఈ విషయానికి సంబంధించిన ఉదంతం ఒకటి కరకగూడెం మండలంలో చోటుచేసుకుంది.ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఓ ఫంక్షన్ హాల్ నిర్మాణంలో ఫంక్షన్ హాల్ యజమానికి, ప్రభుత్వ అధికారులకు మధ్య లావాదేవీల విషయమై రచ్చకెక్కినట్లు తెలుస్తోంది. ఒక మండలం మెజిస్ట్రేట్ అధికారి అయిన తహసీల్దార్ పై బండ బూతులు తిట్టిన ఆడియో క్లిప్ ఇప్పుడు వైరల్ గా మారింది. అందుకు ఇదే సాక్ష్యం అంటూ ఆ ఆడియో క్లిప్ ను తహసీల్దార్ విడుదల చేశారని సమాచారం. ప్రస్తుతం ఆ ఆడియో మండలంలో సంచలనం రేపింది.మండల పంచాయతీ అధికారి తన హెూదా అమరచి అసభ్య పదజాలంతో, రాతలకు వర్ణించలేని ఆ అధికారి బూతు పురాణం లంకించుకున్న ఆడియో క్లిప్పింగ్ శనివారం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది.ఆయన వాడిన పదజాలాన్ని యధాతధంగా ఎవరూ రాయలేదు. మండల స్థాయి అధికారి విలువలు మరిచి సిగ్గు,శరం లేకుండా మాట్లాడిన ఆడియో రికార్డులు విని ఏజెన్సీలో ప్రజానీకం ముక్కున వేలు వేసుకుంటున్నారు. రచ్చకెక్కినఈ తిరకాసుల పంచాయతీ పై ఆదివాసి సంఘాలు గుర్రుగా ఉన్నాయి.ఐదు లక్షల రూపాయలు నాకు ఇచ్చావని బయట వినపడుతోందంటూ ఆ అధికారి చరవాణిలో దురుసుగా మాట్లాడటం, అవతలి వ్యక్తి తన కుటుంబ సభ్యులపై ప్రమాణాలు చేయడంలో మర్మమేంటో తెలియాలని వారు వాదులాడుకోవడం ఆడియో క్లిప్పింగ్ విన్న ప్రజలు ఆ అధికారి నోటి దూల తీరును చిదరించుకుంటున్నారు.ఏజెన్సీలో గిరిజన చట్టాలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి,గిరిజన చట్టాలను నిర్వీర్యం చేస్తూ, అక్రమ కట్టడాలకు అడ్డగోలు అనుమతులను ఇచ్చి లంచాలు తీసుకుంటున్నారని గిరిజన సంఘాల ఆరోపిస్తున్నాయి.రోజు రోజుకి ఏజెన్సీ ప్రాంతంలో నిర్మితమవుతున్న అక్రమ కట్టడాలపైఐటీడీఏ పీవో ఓసారి దృష్టి సారించి, ఆదివాసి చట్టాలకు రక్షణ కల్పించాల్సిందిగా విద్యావంతులైన ఆదివాసి యువత కోరుతున్నారు.

## పెరిక కుల పురగిరి క్షత్రియ కార్యాలయం ప్రారంభం

**ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు - సీనియర్ నాయకులు సిద్దులు**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-భద్రాచలం పట్టణం అయ్యప్ప కాలనీలో పెరికకుల పురిగిరి క్షత్రియ కార్యాలయ పనులకు శంకుస్థాపన చేశారు.. శనివారం జరిగిన పిరికి కుల పు రి గిరి క్షత్రియ సత్రం కార్యాలయం నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై సత్రం నిర్మాణ పనులను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు చేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధులు ,బుడగం శ్రీను, కాంగ్రెస్ నల్ల దుర్గాప్రసాద్,రంగారావు, పెరిక కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికి ఎనలేని సేవలు అందించిన యుగేందర్ -ఎండి రజాక్



కొత్తగూడెం సింగరేణి .సూర్య (మేజర్ న్యూస్ )-వికే-7 ఇంక్లైన్ నందు 36 సం:లు గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందుతున్న యుగంధర్ ఆఫీస్ సూపర్డెంట్ ను వికే-7 ఇంక్లైన్ మేనేజర్ అభిలాష్ ఆధ్వర్యంలో శనివారం పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ సన్మాన సభలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని మాట్లాడుతూ యుగంధర్ కు భార్య ఇద్దరు పిల్లలు (అబ్బాయి, అమ్మాయి) గత 36 సంవత్సరాలుగా ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ సింగరేణి సంస్థకు వారి సేవలు అందించారని, ఎవరికి ఏ అవసరం ఉన్న వారికి సహాయం చేసేవారని, వారి సేవలు ఎన్నటికి మర్చిపోలేమని వారికి అష్టైశ్వర్యాలు కలగాలని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో శేష జీవితం గడపాలని ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు గోదావరి శ్రీనివాస్, హిమాన్షు, ఫిట్ సెక్రటరీ కోటేశ్వరరావు ,శనగరపు శంకర్ బ్రాంచ్ సెక్రటరీ, ఐమన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,,సురేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ డేవిడ్, అనిల్ ,రాందాస్, రంజిత్ ,బుడిగ రాజేశ్వరరావు, గడ్డం వెంకన్న, రవీందర్, రాజయ్య, కోటేశ్వరావు, సదానందం,పూర్ణ, బషీర్, నాయకులు, వి కే సెవెన్ రిటైర్డ్ కార్మికులు, కార్మికులు కార్యకర్తలు, బంధుమిత్రులు ,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్చంద సంస్థలు ముందుకు రావాలి

**-డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-వేసవి దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్చంద సంస్థలు ముందుకు రావాలని డీసీఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో శనివారం వీరభద్ర వాటర్ సర్వీసింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తీవ్ర ఎండల దృష్ట్యా పట్టణంలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా అయ్యేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వద్దిపర్తి వీరరాఘవాచారి, గంధమల్ల రాజయ్య, గుమ్మడివల్లి నర్సింహారావు, తిరుమల రమేష్, కూర చంద్రం, నల్లమల్ల వేణు, బండారు సత్యనారాయణ, మోత్కురు రవి, వజ్జల రాము, డాక్టర్ మస్తాన్, దారా చిరంజీవి, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, రఘునాథ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన రైతులు

-సుమారు 20 ఎకరాలు పంట నష్టం
- నిప్పు అంటించి ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు
- దళారుల నుండి ఎకరాకు 60 వేలు చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని రైతుల డిమాండ్





ఆళ్ళపల్లి ,సూర్య( మేజర్ న్యూస్)- మండల కేంద్రానికి చెందిన కొందరు రైతులు నకిలీ మొక్కజొన్న విత్తనాలతో సుమారు 20 ఎకరాల్లో తీవ్రంగా నష్టపోయారు బాధిత రైతులు గుండెబోయిన రామకృష్ణ కొమ్మ శ్రీను నాతి దుర్గేష్ పరమ రమేష్ బట్టు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం కొందరు దళారులు మేల్ ఫిమేల్ మొక్కజొన్న విత్తనాలంటూ 105 రోజులకే పంట చేతికి వస్తుందని వచ్చిన పంటను తామే కొనుగోలు చేస్తామని మాయ మాటలు చెప్పి వసుధ వన్ సిక్స్ వన్ అనే నకిలీ మొక్కజొన్న విత్తనాలను తమకు అంట కట్టారని పంట వేసి 120 రోజులు గడిచినప్పటికీ ఒక కంకి కూడా రాకపోవడం పంట అంతా ఎండిపోవడంతో నష్టపోయామని తెలుసుకొన్నామని తెలిపారు ఒక ఎకరాకు పెట్టుబడికి సుమారు 40 వేల రూపాయలు ఖర్చు అయిందని పంట చేతికొస్తే ఎకరాకు లక్ష రూపాయల వరకు వస్తుందని ఆశపడిన మాకు మొత్తానికే నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు ఎండిపోయిన మొక్కజొన్న చేనుకు నిప్పట్టించి ఆగ్రహం వ్యక్తం చేశారు నకిలీ విత్తనాలు అంటగట్టి మోసం చేసినటువంటి దళారులనుండి ఎకరాకు 60 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## ఉగాది పండుగ సందర్భంగా ఉభయ రాష్ట్రాల స్థాయి కవితల పోటీలు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ కళాపరిషత్, ఉగాది ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉభయ తెలుగురాష్ట్రాల స్థాయి కవితల పోటీకి కవులకు ఆహ్వానం పలుకుతున్నట్లు పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు తెలిపారు.ఇటీవల కాలంలో రాష్ట్ర, దేశ స్థాయిలో వెల్లువెత్తుతున్న సెల్ ఫోన్స్ మాధ్యమంగా జరుగుతున్న సమాచార చౌర్యం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తుంది. ఎదుటి వారి ప్రజాస్వామిక హక్కులకు ఆటంకం కలిగించే వారెవరినైనా? ఏ స్థాయిలో వున్నవారినైనా నిగ్గదీసి అడగాల్సిన బాధ్యత ప్రధానంగా కవులు, కళాకారులపైనే వుందని విజ్ఞుల అభిప్రాయం. వారి అభిప్రాయాన్ని అనుసరిస్తూ మేము శ్రీక్రోధి నామ ఉగాది సంధర్భంగా ఉభయ తెలుగురాష్ట్రాల కవులను, ఆ సమాచార చౌర్యాన్ని ఖండిస్తూ 30 పంక్తులకు మించకుండా కవితలు వ్రాసి క్రింద పేర్కొన్న సెల్ నెంబర్ కి వాట్సాప్ చేయవలసిందిగా కోరారు.విజేతలకు నగదు పురస్కారం, జ్ఞాపికలతోపాటు దుశ్శాలువతో సత్కారం వుంటుందని తెలిపారు.ప్రథమ బహుమతి : రూ.3116/- లు.ద్వితీయ బహుమతి : .2116/- తృతీయ బహుమతి : 1516/-2.రెండు ప్రోత్సాహక బహుమతులు: ఒక్కొక్కరికి రూ.1116/- లు.బహుమతి పొందిన కవితలను కవులు వేదిక మీద స్వయంగా కవితాగానం చేయాల్సి వుంటుందన్నారు. విజేతలకు ఉచిత ఎ/సి రూం, భోజన వసతి కల్పించబడునని,కవితలు చేరాల్సిన ఆఖరి ఏప్రిల్ 5 అని,కవితలు సెల్ నెంబర్:- 9849890322 పంపించాలని తెలిపారు.

# వంశీ కృష్ణకు నివాళులు

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి, యాసా



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి, (30) :** పట్టణంలో రాధాకృష్ణ మూర్తి హాస్పటల్ ప్రక్కన ఉన్న రక్త పరీక్ష ల్యాబ్ టెక్నీషియన్ కొదమ సింహం , వంశీకృష్ణ శుక్రవారం తెల్లవారు జామున గుండె పోటు తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి : పట్టణంలో గల చంద్రుపట్ల రోడ్డులో గల బొమ్మరిల్లు టౌన్ షిప్ లో నివాసము ఉంటూ, పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రాధాకృష్ణ మూర్తి వైద్యశాల ప్రక్కన్న రక్త పరీక్ష లు చేయు ల్యాబ్ టెక్నీషియన్ నడుపుతున్న కొదమ సింహం వంశీకృష్ణ, శుక్రవారం తెల్లవారు జామున తన నివాస గృహం లో ఒక్క సారిగా గుండె పోటు రావడంతో కుప్పకూలి పోయిన వంశీ కృష్ణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వంశీ కృష్ణ కు బార్య (35), దివ్య, కూతురు కృతిక, కుమారుడు, చింటు, ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పసుమర్తి చందర్రావు ,ఉబ్బన గోపాల స్వామి, యాకూబ్ అలీ బైర్ల కాంతారావు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, ఎస్.కె ఉస్మాన్, నల్లగట్ల కిషోర్ (మిమిక్రీ) ,నోటి కృష్ణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు , యాసా శ్రీకాంత్ ,తోట సుబ్బారావు, సాంబ ,ఎస్ కే యూసుఫ్ ,బొల్లం ఉపేందర్, బొడ్డు తిరుపతిరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాస్టర్ జెర్మీయా బాబు ప్రధమ జ్ఞాపకార్ధ కూడికలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు మార్చి30(సూర్య న్యూస్) :** కల్లూరు శాంతినగర్ కు చెందిన ఐ బి సి చర్చి పాస్టర్ గౌడిపెరు జెర్మీయా బాబు ప్రథమ జ్ఞాపకార్ధ ఆరాధన కూడిక చర్చి ప్రాంగణంలో జరుగగా, ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వారి సేవలను, సంఘం లో వారు చేసిన దైవ సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో జెర్మీయా బాబు సోదరులు, పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పలు సంఘాల పాస్టర్లు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వంశీ కి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (30) :** గుండె పోటుతో మరణించిన కల్లూరు కు చెందిన ప్రముఖ ల్యాబ్ టెక్నీషియన్ కొదమ సింహం వంశీ (38) భౌతిక కాయాన్ని, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, శనివారంచంద్రుపట్ల రోడ్డు బొమ్మరిల్లు టౌన్ షిప్ లో గల వారి నివాస గృహం లో పూల వంశీ బౌతిక కాయాన్ని సండ్ర, వారి అనుచరులు,సందర్శించి వంశీ పార్థివ దేహానికి పూలమాలలు మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వంశీతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు, సంతాపం తెలిపిన వారిలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, పాలెపు రామారావు,జెడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు, మండల నాయకులు లక్కినేని రఘు, మేకల కృష్ణ, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు, ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ, కాటేపల్లి రజనీ కాంత్, ఇస్మాయిల్, షేక్. కమ్లి, రాచమల్ల నాగేశ్వరావు, కొరకొప్పు ప్రసాద్, సిహెచ్ కిరణ్ కుమార్, ఖమ్మంపాటి రమేష్, పుసులూరి శ్రీను, పిచ్చిరెడ్డి, చారు గుండ్ల సందీప్, సలీం, తదితరులు ఉన్నారు.

# ఘనంగా రన్ ఫర్ జీసస్



**క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**మత సామరస్యతను కాపాడే బాధ్యత మనదే**

**ఎస్సై షేక్ షాకీర్**

**ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**

**కల్లూరు మార్చి30(సూర్య న్యూస్):** మతసామరస్యతను కాపాడాలని దేశ పౌరులుగా అట్టి బాధ్యత మన మీద ఉన్నదని ఎస్సై షేక్ షాకీర్,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మండల ఐక్య క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ను శనివారము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై షేక్ షాకీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని ఆయన అన్నారు. క్రైస్తవ ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు యొక్క సిలువ మరణ పునార్ధానములను ప్రకటిస్తూ యేసు కొరకు పరిగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఏసు క్రీస్తు ప్రభువు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందని అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు వారు నేర్పించిన బోధ ప్రేమ,శాంతి, సమాధానము దేశంలో నెలకొల్పబడాలని అందుకు క్రైస్తవులందరూ ప్రార్థించాలని తెలియజేశారు. రాష్ట్రంలలో పలుచోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను అందరు ముక్తకంఠంగా ఖండించాలని తెలిపారు. క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్నా క్రైస్తవుల పై ఎందుకు దాడులు చేస్తున్నారో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశము,రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు.అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ,ఎన్సిసి,టిసిసి సంయుక్తంగా నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎన్ఎస్పి క్రాస్ రోడ్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఎస్ఐ షాకీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కార్యక్రమం అధ్యంతం క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మల్ కుమార్,ఏ ఐ సి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు ,మండల అధ్యక్షులు టి.ఎబినేజర్,గౌరవ అధ్యక్షులు టి.సంజీవరావు, ఉపాధ్యక్షులు పి. దయాకర్,కార్యదర్శి ఎం.జాన్ పరంజ్యోతి,కె.మహేష్ ,కె.మెషక్,దాసరి నతానియల్,దేవ సహాయం,ఎం.కెనడీ రాజ్,సమర్పన్ పాల్, స్టీవెన్, రాజశేఖర్,సుందర్ రాజు, దాసన్న,పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు..

# ఆత్మహత్యలు చేసుకుంటేనే చెల్లిస్తారా...!

### వేతనాలు కోసం పంచాయతీ వర్కర్స్ ఆందోళన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ మల్టీఫర్పస్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, యూనియన్ జిల్లా కార్యదర్శి రామదాసు లు ఆరోపించారు.వేతనాల కోసం శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.వివిధ డిమాండ్ల లతో కూడిన వినతి పత్రం ను మండల పంచాయతీ అధికారి కి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరు,ఏడు నెలలు గా వేతనాలు ఇవ్వకుంటే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు.ఆత్మహత్యలు చేసుకుంటేనే చెల్లిస్తారా అని అగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల వేధింపుల కారణంగా కొణిజర్ల మండలం లోని అంజనాపురం గ్రామంలో వర్కర్ ఆత్మహత్యయత్నం కు పాల్పడ్డాడని అన్నారు. వెంటనే వేతనాలు అందించాలని కోరారు ప్రతీ నెలా 5 వ తేదిలోపే చెలించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు షేక్ రహితుల్లా, వీరబాబు, అనిత,సుధాకర్ నరసింహారావు,బుచ్చి రాములు, నగేష్, పుల్లయ్య,బాబు,జానీ,చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్




**సత్తుపల్లి టౌన్, మార్చి 30,సూర్య న్యూస్ :** గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణములో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ మరియు తెలంగాణా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శాసన సభ్యులు డాక్టర్, మట్టా రాగమయి దయానంద్ జండా ఊపి ప్రారంభిచారు. ఆమె మాట్లాడుతూ మానవుల కోసం యేసు క్రీస్తు ప్రాణ త్యాగము చేశారు. ఆ త్యాగన్ని గుర్తు చేసుకుంటూ యేసు తిరిగి లేచాడు. పాస్టర్లు, క్రిస్టియన్స్ సోదరులు జయహెూ అను నినాదం చేశారు.ఎన్. సి. సి. సత్తుపల్లి మండల అధ్యక్షులు పిల్లి రవి కిరణ్ పాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజల రాణి, నిర్మలా దేవి, టి. సి. సి. వ్యవస్థపాక అధ్యక్షులు బిషప్,ఎమ్. డి. సుదర్శనం, రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు పింగుల సామేలు, ఎన్. సి. సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఏసుదాసు, టీ. సి. సి. రాష్ట్ర కన్వీనర్ ఎమ్.నిరీక్షణరావు,బేతంపూడి వర ప్రసాద్, ఏ. శాంసన్, ఎన్. యాకోబు , యస్, మ్యాథస్, 5 మండలాల అధ్యక్షులు, శ్రీనివాసరావు – తల్లాడ, యోబు – కల్లూరు, బి, వర ప్రసాద్, బి, రాజా, సుధీర్, పి. పాల్ రాజు, రాబర్ట్ నోబెల్, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాస్టర్ వాళ్ళ విజయ్ కుమార్ అల్పాహారం ఏర్పాటు చేశారు.

# ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి



–డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు , లిక్కి బాలరాజు ,కాలంగి హరికృష్ణ

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– నేటితో టోకెన్ల గడువు ముగుస్తోందనీ ఆ కాలేజీల, వసతి గృహలకు సరుకులు సరఫరా చేసిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ,ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోనీ రేపటిలోగా ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయలి అని డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని వసతి గృహలకు బడ్జెట్ రాక, అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక ,డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందనీ,దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్ మెంట్ట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే అని,బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదు. డైట్ బిల్స్ ఇవ్వలేదు,నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, వసతి గృహ టెండర్ దారులు,ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారనీ,గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయనీ అన్నారు.గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసింది. అలాగే మెస్ బిల్స్ కూడా విడుదలకు కూడా టోకెన్స్ ఇచ్చారాని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని,కానీ నేటి వరకు నయా పైసా చెల్లించలేదు. రేపటితో(ఈనెల 31నాటికి) టోకెన్ల గడువు ముగుస్తోందనీ,కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని అనేక రూపల్లో తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు.విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తామని, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్, మెస్ బిల్లుల నిధులకు సంబంధించి నయాపైసా చెల్లించలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉగాది పండుగ సందర్భంగా ఉభయ రాష్ట్రాల స్థాయి కవితల పోటీలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )–శ్రీ క్రోధి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ కళాపరిషత్, ఉగాది ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉభయ తెలుగురాష్ట్రాల స్థాయి కవితల పోటీకి కవులకు ఆహ్వానం పలుకుతున్నట్లు పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు తెలిపారు.ఇటీవల కాలంలో రాష్ట్ర, దేశ స్థాయిలో వెల్లువెత్తుతున్న సెల్ ఫోన్స్ మాధ్యమంగా జరుగుతున్న సమాచార చౌర్యం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తుంది. ఎదుటి వారి ప్రజాస్వామిక హక్కులకు ఆటంకం కలిగించే వారెవరినైనా? ఏ స్థాయిలో వున్నవారినైనా నిగ్గదీసి అడగాల్సిన బాధ్యత ప్రధానంగా కవులు, కళాకారులపైనే వుందని విజ్ఞుల అభిప్రాయం. వారి అభిప్రాయాన్ని అనుసరిస్తూ మేము శ్రీక్రోధి నామ ఉగాది సంధర్భంగా ఉభయ తెలుగురాష్ట్రాల కవులను, ఆ సమాచార చౌర్యాన్ని ఖండిస్తూ 30 పంక్తులకు మించకుండా కవితలు వ్రాసి క్రింద పేర్కొన్న సెల్ నెంబర్ కి వాట్సాప్ చేయవలసిందిగా కోరారు.విజేతలకు నగదు పురస్కారం, జ్ఞాపికలతోపాటు దుశ్శాలువతో సత్కారం వుంటుందని తెలిపారు.ప్రథమ బహుమతి : రూ.3116/- లు.ద్వితీయ బహుమతి : .2116/- తృతీయ బహుమతి : 1516/-2.రెండు ప్రోత్సాహక బహుమతులు: ఒక్కొక్కరికి రూ.1116/- లు.బహుమతి పొందిన కవితలను కవులు వేదిక మీద స్వయంగా కవితాగానం చేయాల్సిటుందన్నారు.లివిజేతలకు ఉచిత ఎ/సి రూం, భోజన వసతి కల్పించబడునని,కవితలు చేరాల్సిన ఆఖరి ఏప్రిల్ 5 అని,కవితలు సెల్ నెంబర్:- 9849890322 పంపించాలని తెలిపారు.పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉగాది 2024 ఉత్సవాలను ఏప్రిల్ 9,10,11 తేదీలలో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఉగాది ఉత్సవాలకు సంభందించి కరపత్రాలను శనివారం ఆవిషకరించారు ఈ ఆవిష్కరణలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు.ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు,ఉపాధ్యక్షులు డాక్టర్ నామా బుచ్చయ్య కోశాధికారి తలహర్లా లింగమూర్తి,కవితా పోటీల నిర్వాహకులు ప్రముఖ కవి సిరంశెట్టి కాంతారావు. , తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న జిఎం లకు ఆత్మీయ సన్మానం



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి సంస్థ లో వివిధ ఏరియా లో వివిధ హెూదాలలో పని చేసి ప్రస్తుతము కార్పొరేట్ పరిధిలోని హెచ్ఆర్డి ,టెక్నికల్ సర్వీస్ డిపార్ట్మెంట్ల నందు జిఎం లుగా పనిచేస్తూ ఈ నెల పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా జిఎం (హెచ్ఆర్డి) బిహెచ్.వెంకటేశ్వర రావు, జిఎం (ఈఎం) టెక్నికల్ సర్వీస్ జిఎస్ రామచంద్ర మూర్తి డైరక్టర్ పర్సనల్ ఆపరేషన్స్ ఎన్వికే శ్రీనివాస్, డైరక్టర్(పిపి) జి.వేంకటేశ్వర రెడ్డిలు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, జిఎం (హెచ్ఆర్డి) బిహెచ్.వెంకటేశ్వర రావు మైనింగ్, వాచ్ఆర్డి విభాగానికి ముఖ్యముగా మందమర్రి నందు అతి తక్కువ సమయంలో స్కిల్ డేవలప్మెంట్ ను ఏర్పాటు చేయటం లో, ఉద్యోగులకు వారి వృత్తులలో మరింత నైపుణ్యం సాధించటానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం లో ఎంతో కృషి చేశారని జిఎం (ఈఎం) టెక్నికల్ సర్వీస్ జిఎస్ రామచంద్ర మూర్తి పర్చేస్ ఈఎం విభాగానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమములో డైరక్టర్ పర్సనల్ ,ఆపరేషన్స్ ఎన్వికే శ్రీనివాస్, డైరక్టర్(పిపి) జి.వేంకటేశ్వర రెడ్డి గార్లతో పాటు పదవీ విరమణ పొందుతున్న జిఎం (హెచ్ఆర్డి) బిహెచ్.వెంకటేశ్వర రావు, జిఎం (ఈఎం) టెక్నికల్ సర్వీస్ జిఎస్ రామచంద్ర మూర్తి మరియు జిఎం(సిపిపి) జే.రమేష్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే.బసవయ్య, జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎడ్యుకేషన్)ఎన్.వేంకటేశ్వరరావు, జిఎం(ఐ%డ%పిఎం)ఏ.రవి కుమార్, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జిఎం (పర్సనల్) ఐఆర్%డ%పిఎం బి.హనుమంత రావు, జిఎం(పర్సనల్) ఈఈ %డ% సిఎస్ఆర్ కవితా నాయుడు, జిఎం(ప్రాజెక్ట్ ప్లానింగ్) కే.సాయి బాబు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బ రావు, జిఎం(సోలార్) జానకిరామ్, జిఎం(ఎన్విరాన్మెంట్) జేవిఎల్ గణపతి, జిఎం(ఈఎం) స్టోర్స్ బల్లా జిఎస్ఎస్ఎన్ మాచరయ్య, జిఎం(కాంట్రాక్ట్ మేనేజ్మెంట్) మోహన్ రెడ్డి, సిఎంఓ ఎం.సుజాత, జిఎం(యూజి) వై.రఘు రామి రెడ్డి, జిఎం(హెచ్ఆర్డి) వి.కృష్ణయ్య, ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

**–బిల్లులు విడుదల చేయకపోతే ప్రభుత్వ హాస్టళ్లు ఎలా నిర్వహించాలి?**

**–విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్, రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి**

**–గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తే తగిన రీతిలో స్పందించి తీరుతాం**

**–టి నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి**

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం స్థానిక మంచికంటి భవన్ లో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వడం లేదనీ,డైట్ బిల్లులు ఇవ్వకుండా సంక్షేమ వసతి గృహాలను ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. బిల్లుల మంజూరు కేవలం తెల్ల పేపర్లలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయనీ, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించడానికి వసతి గృహాల అధికారుల దగ్గర డబ్బులు లేని కారణంగా రెగ్యులర్ మెనూ ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయనీ, పౌష్టిక విలువలు లేని ఆహారం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నా బిల్స్ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిదర్శనం అన్నారు. 7 వేల కోట్లకు పైగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయనీ, విద్యా సంవత్సరం పూర్తి కావస్తోందనీ ఇప్పటికే ట్యూషన్ ఫీజులు చెల్లించని కారణంగా ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయనీ అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వమే వేసవి సెలవుల్లో ఎప్ సెట్ మరియు నీట్ కోచింగ్ ఇవ్వాలని, ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు మెడిసిన్,బిడీఎస్, అగ్రికల్చర్ బీఎస్సీ వంటి కోర్సులు చదవలేక పోతున్నారనీ కార్పోరేట్ ప్రమాణాలతో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు, స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ భూపేంధర్, జిల్లా సహాయ కార్యదర్శులు మందా నాగకృష్ణ, జె భవ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

**-ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటుకు కట్టుదిట్టమైన చర్యలు**
**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



కొత్తగూడెం కలెక్టరేట్ .సూర్య (మేజర్ న్యూస్ )- పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర




ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐ డి ఓ సి నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు ఐ టీ డి ఏ పి ఓ ప్రతిక్ జైన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ ల ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్ఎంఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించు కోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ అత్యవసర సేవలలో పాల్గొనే




సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంపై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. 85 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజెన్లకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు.మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్ కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలాలి మాట్లాడుతూ మే 1 ఒకటి 2 మరియు 3 తేదీలలో జరుగు ప్రెసెండింగ్ అధికారులు మరియు సహాయ ప్రెసెండింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసిందిగా ఏ ఆర్ ఓ లను ఆదేశించారు. శిక్షణకు హాజరు అయ్యే ప్రెసెండింగ్ అధికారులు మరియు సహాయ ప్రసంగం అధికారులు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని తెలిపారు.జిల్లాలో ప్రతి శిక్షణ కేంద్రానికిఇన్చార్జిగా జిల్లా అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.ప్రతి అధికారి వారికి కేటాయించిన కేంద్రాలను తనిఖీ చేసిఅన్ని ఏర్పాట్లును పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ నిర్వర్తించేందుకు జిల్లాలో వినియోగించే ప్రతి సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ళ వయస్సు గల వారు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు పోలింగ్ అధికారులు వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.పోస్టల్ బ్యాలెట్లు, ఇంటి వద్ద ఓటింగ్ పొందడానికి ఫారం 12 డీ లను రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏ ఆర్ ఓ లు, ఎలక్షన్ సూపర్డెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాటశాలల్లో సెంట్రల్ సిలబస్ ఏర్పాటు - ఏఐటికయూసి



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐట్నియూసి) ఆద్వర్యంలో శేషగిరి భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యూనియన్ నాయకులు వొక ప్రకటన విడుదల చేశారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల సమయంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటిరీయూసి) కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు గుర్తింపు సంఘంగా గెలిచిన (ఏఐటినయూసి) యూనియన్ యాజమాన్యంతో చర్చలు జరిపి సింగరేణి పాటశాలల్లో సెంట్రల్ సిలబస్ (సి.బి.ఎస్.ఈ) అమలు చేయాలని కోరడం జరిగింది. అందుకు అంగీకరించిన యాజమాన్యం ది.26.03.2024న సింగరేణి పాటశాలల్లో సెంట్రల్ సిలబస్ ని ఏర్పాటు చేయడానికి కార్మికులనుండి అనుకూలంగా అభిప్రాయాన్ని సేకరించడానికి సర్క్యులర్ జారీ చేసింది. కార్మికుల పిల్లలకు మెరుగైన విధ్య అందింపచేయడానికి అదేవిధంగా పిల్లల చదువులకు వెచ్చిస్తున్న అధిక ఖర్చులను ఈ సిలబస్ ని సింగరేణి పాటశాలల్లో అమలు చేయడం ద్వారా తగ్గించే అవకాశం ఎంతో ఉన్నది. కావున కార్మికులు సర్క్యులర్ ద్వారా యాజమాన్యం కోరిన వివరాలను అందించి సెంట్రల్ సిలబస్ ని అందించడానికి సహకారం అందించాల్సింది గా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) కార్మికులను కోరుతున్నది. ఈ సర్క్యులర్ లో 01 వ తేదీ లోపున కార్మికుల అభిప్రాయాలను తెలియపరచాల్సిందిగా కోరడం జరిగింది, ఈ సమయాన్ని కొంత పెంచాల్సిందిగా యాజమాన్యాన్ని ఏఐట్నియూసి కోరుతుంది. ఈ సమావేశంలో యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ, వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, ఎస్. రాము, బి. రవీందర్, నితిన్, రామ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భగుడిలో ఫోటోలు తీసిన బిజెపి అభ్యర్థి

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):- భద్రాద్రి రామాలయంలో సామాన్య భక్తులకు సెల్ఫోన్ నిషాదం . కానీ ప్రజాప్రతినిధులకు సెల్ ఫోన్ నిషేధం లేదా? అని రామభక్తులు ప్రజలు అంటున్నారు.. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం లో శనివారం అపచారం చోటు చేసుకోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అంతరాలయంలోని శ్రీ సీతారాముల మూలవరులను ఫొటో తీసేఅధికారం భద్రాచలం దేవస్థానంలో పనిచేసే అధికారులకుకానీ, ఆలయ ఉద్యోగులకు కానీ లేదు. ఇలా ఫోటోలు తీసే ఎవరు తీయకూడదని రామయ్య దర్శనానికి వెళ్లే భక్తుల వద్ద నుండిఆలయ సెక్యూరిటీ సెల్ ఫోన్లు తీసుకువెళ్లకుండాబయట ఉన్న సెల్ ఫోన్ కౌంటర్లలో డిపాజిట్ చేసేవిధంగా చర్యలు తీసుకుంటారు. అయితే శనివారంమహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీసీతారామ్ నాయక్ భద్రాద్రి రామయ్య దర్శనానానికివచ్చారు. ఆయన వెంట వచ్చిన మహబూ బాద్ కు చెందిన సీతారాం నాయక్ వెంట వచ్చిన అనుచరులు దర్శించు కుంటున్న సమయంలో గర్భగుడిలో ఫోటోలు తీసి సోషల్ మీడియా కన్వీనర్ కు పంపించారు.. అవగాహన లేకుండా అతను వాట్సాప్ గ్రూపులలో సెండ్ చేయడంతో అది కాస్త హల్ చల్ గా మారింది ..అనుక్షణం అలెర్ట్ గా ఉండే సెక్యూరిటీ సిబ్బంది రాజకీయ నాయకులు అనే ఉద్దేశంతో తనిఖీలు చేపట్టకపోవడంతో అపచారం చోటుచేసుకుంది. అయితే రామయ్య సేవలో తరించే బిజెపి నాయకులే ఇటువంటి అపచారానికి పాల్పడడంతో రామభక్తులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# బోడేపూడి కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని దోచుకున్న బీఆర్ఎస్ నేతలను ప్రజలు క్షమించరు

**-అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజలను పీల్చి పిప్పి చేసిన బీఆర్ఎస్ నేతల నిజస్వరూపాన్ని బయటపెడతాం**
**-అధికార కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రయత్నాలను అడ్డుకుంటాం**
**-ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీ తో గెలిపిస్తాం**
**-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



అధికారం ఉన్నప్పుడు దాన్ని అడ్డుపెట్టుకొని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ప్రజలను దోచుకున్న బీఆర్ఎస్ పార్టీ నేతలను ప్రజలు క్షమించరని కచ్చితంగా శిక్షిస్తారని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు వెల్లడించారు. శనివారం కొత్త లింగాల లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం అధికారాన్ని అడ్డం పెట్టుకొని అన్ని వ్యవస్థలను అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని అరాచకాలు చేశారని మండలంలో మండలంలో మద్యం భూముల దందా, కాంటాక్టర్ ల అవతారం ఎత్తి దోపిడీ పాల్పటారని ఆరోపించారు. అధికారాన్ని అండగా పెట్టుకొని ప్రజా నాయకులు అని చెప్పుకు ంటూ ప్రజల ఆస్తులు దోచుకు న్నారని మీరు చేసిన అరెస్ట్ కాలు వీరు చేసిన అరాచకాలను ప్రజలు మర్చిపోలేరని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల నేతలు మాఫియా అవతారం ఎత్తి మండలం శాసించి మండలాన్ని శాసించి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజలనుపిల్చి పిప్పి చేసిన బీ టిఆర్ఎస్ నేతల నిజ స్వరూపాన్ని బయట పెడతామని అన్నారు. తమన్న తమ అన్న బోడేపూడి రమేష్ బాబు పేరు చెప్పుకొని ఆయన ఆయన వారసులమని చలామణి అవుతున్న వారికి బుద్ధి చెప్తామని అన్నారు. బోడేపూడి వారసులు తామవుతామని ఇతరులు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇప్పటికి మూడు పార్టీలు మారాడని సిద్ధాంతం కోసం కాకుండా తన స్వలాభం కోసం పార్టీలు మారడం ఆయనకు ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. మండలంలో బి ఆర్ బి ఆర్ ఎస్ నేతలు చేసిన అవినీతిపై బహిరంగంగా చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నేతలు సమయం, తేదీ, స్థలం చెప్పాలని సవాల్ చేశారు. అధికారం లేకుంటే బ్రతకలేమని ఆలోచనకు వచ్చిన బీఆర్ఎస్ మండల నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని వారిని అడ్డుకుంటామని తెలిపారు. మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పేదల ఇండ్లు కూల్చడం దుర్మార్గమైన చర్య

**-దోషులపై చర్యలు లేవు, పేదలపై ప్రతాపం ఏంది. ఆర్డీవోకు సీపీఐ ప్రశ్న**

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



మార్చి 30 ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రఘునాథపాలెం మండలంలో పేదప్రజలపై ప్రతాపం చూపిస్తూ ఇండ్లను, షెడ్లు కూల్చివేయటం హీనమైన చర్యఅన్ని సిపిఐ తీవ్రంగా విమర్శించింది. సిపిఐ ప్రతినిధి బృందం ఆర్డీవో కి వినతిపత్రం ఇచ్చే ప్రయత్నం చేశారు కోర్టు నడుస్తున్నాయి కాబట్టి సూపర్డెంట్ సయ్యద్ రెహమాన్ కి అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం వివరిస్తూ అధికారులు మేలుకోవటం మంచిదే అని ఇన్నాళ్లు ఎందుకు నిద్రపోయారు కోవర్టు వంటి గాళ్ళతో కుమ్మకై ఇష్టం వచ్చినట్టు డబ్బు దన్నుకున్నారని పేదలను కొనుక్కొని లేదా వారి వారసులు ఇండ్లను కట్టుకుంటే దౌర్జన్యం చేయటం ఎందని సలాం ప్రశ్నించారు ఫ్రీడమ్ ఫైటర్స్ ఎవరు వాళ్ల బంధువులు అవసరానికి అమ్ముకొని ఉండవచ్చు విచారం చేయకుండా పిచ్చోడి చేతికి రాయి దొరికినట్టు సరైంది కాదని క్రింద స్థాయి నుంచి అధికారులు మాములు మత్తులో మునిగి పేదల భూములు అమ్ముకున్నారని వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని అధికార అండ దండ లేకుండా ఇష్టం వచ్చినట్టు దొంగ కాగితాలు సృష్టించి స్థలాలు అమ్ముకోవడం జరిగింది పూర్తి స్థాయిలో అధికారుల పాత్ర పూర్తిగా ఉందని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పేదలకు న్యాయం చేయాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఇల్లు కట్టుకొనే సమయాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. దొంగ కాగితాలు ఉన్న వారిపై, సృష్టించిన వారిపై అధికారుల పై చర్యలు తీసుకోవాలి. సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, 3 టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శషిధర్,ఎస్ కే. చానా, జ్వాలా నర్సింహారావు, ఎస్ కే. రెహమాన్, డా. ఖాసీం పాషా, రాజు తదితరులు పాల్గున్నారు.

# ప్రతీ బి.జే.పి కార్యకర్త గెలుపే లక్ష్యంగా అభ్యర్థి లా పని చేయాలి

**-ఖమ్మం అసెంబ్లీ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థితాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**



భారతీయ జనత పార్టీ ఖమ్మం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖమ్మం అసెంబ్లీ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యాచరణ గురించి చర్చించారు. సలహాలు, సూచనలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి మనం గెలిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెచ్చుకొని ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా , అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ,పార్ల మెంట్ ప్రభారీ శ్రీకాంత్ , బీజేపీ రాష్ట్ర నాయకులు సాగర్,జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ రాథోడ్,ఖమ్మం పార్లమె ంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు , ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి,జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్ర శేఖర్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి రవీంద్ర,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత,బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకటే , తాజునోత్ భద్రం నాయక్ , కుమిలి శ్రీనివాస్ పొట్లపల్లి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

శాంతి భద్రతలకు విగాథం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి బోనకల్ పోలీసులు కవాతు నిర్వహించారు. వైరా ఏసీపీ రెహమాన్, మధిర సీఐ డి. మధు, ఎస్సై కె. మధుబాబు ల ఆధ్వర్యంలో బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోనకల్, గోవిందాపురం (ఎల్) గ్రామాలలో సాయుధ బలగాలతో కలిసి పోలీస్ అధికారులు గ్రామంలో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామన్నారు.

# విద్యుత్ అంతరాయం

**సత్తుపల్లి టౌన్, మార్చి 30, సూర్య న్యూస్**

పట్టణ పరిధిలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 33/11కేవీ సబ్ స్టేషన్ పరిదిలో ఫీడర్ మెయింటెనెన్స్ నిమిత్తం కళా భారతి రోడ్, అంబేద్కర్ నగర్,కల్పతరువు రోడ్, అవని వెంచర్, లలిత కుమారి ఆసుపత్రి రోడ్ ,జూపల్లి హాస్పిటల్ రోడ్,, మహాత్మా గాంధీ రోడ్,రామాలయం రోడ్ పరిధిలో అంతరాయం కలుగుతుంది వినియోగదారులు సహకరించ గలరని ఏ ఈ శరత్ కోరారు.

# రన్ ఫర్ జీసస్




**సత్తుపల్లి టౌన్, మార్చి 30,సూర్య న్యూస్**

గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణములో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ మరియు తెలంగాణా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శాసన సభ్యులు డాక్టర్, మట్టా రాగమయి దయానంద్ జండా ఊపి ప్రారంభిచారు. ఆమె మాట్లాడుతూ మానవుల కోసం యేసు క్రీస్తు ప్రాణ త్యాగము చేశారు. ఆ త్యాగన్ని గుర్తు చేసుకుంటూ యేసు తిరిగి లేచాడు. పాస్టర్లు, క్రిస్టియన్స్ సోదరులు జయహో అను నినాదం చేశారు.ఎన్. సి. సి. సత్తుపల్లి మండల అధ్యక్షులు పిల్లి రవి కిరణ్ పాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజల రాణి, నిర్మలా దేవి, టి. సి. సి. వ్యవస్థపాక అధ్యక్షులు బిషప్,ఎమ్. డి. సుదర్శనం, రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు పింగుల సామేలు, ఎన్. సి. సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఏసుదాసు, టీ. సి. సి. రాష్ట్ర కన్వీనర్ ఎమ్.నిరీక్షణరావు,బేతంపూడి వర ప్రసాద్, ఏ. శాంసన్, ఎన్. యాకోబు , యస్, మ్యాథస్, 5 మండలాల అధ్యక్షులు, శ్రీనివాసరావు - తల్లాడ, యోబు - కల్లూరు, బి, వర ప్రసాద్, బి, రాజా, సుధీర్, పి. పాల్ రాజు, రాబర్ట్ నోబెల్, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.అనంతరం పాస్టర్ వాళ్ళ విజయ్ కుమార్ అల్పాహారం ఏర్పాటు చేశారు.

# స్వేచ్ఛాయుత ఎన్నికలకు ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యత నెరవేర్చాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**





ఖమ్మం,(సూర్య బ్యూరో): స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యతను నెరవేర్చాలని ఖమ్మం సర్కిల్ సహాయ కార్మిక అధికారిణి సిహెచ్. వెంగమాంబ తెలిపారు. శనివారం స్థానిక రోటరీ క్లబ్ నం దు కార్మిక శాఖ ఆధ్వర్యంలో టూ వీలర్ మెకానిక్ ఓనర్స్, వర్కర్స్ అసోసియేషన్ సభ్యులకు లోకసభ-2024 ఎన్నికలపై సహాయ కార్మిక అధికారిణి అవగా హన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారిణి మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ పై కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్మికులచే సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్లోడ్ చేయించుట జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి పివికె. శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఇంటి పన్ను రాయితీ గడువు

ఖమ్మం, (సూర్య బ్యూరో): ఇంటి పన్ను వడ్డీపై రాయితీకి నేటితో గడువు ముగియనుందని, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకనూ ఇంటి పన్ను కట్టాల్సిన వాళ్ళు ఉంటే నేటి (ఆదివారం) ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నగర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన కౌంటర్లలో బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లోను ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని ఖమ్మం నగరం ప్రజలందరూ ఉపయోగించుకొని ఇంటి పన్ను చెల్లించాలని కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పశువుల అక్రమ రవాణా

**- అడ్డుకున్న ఎస్ఐ కే. వెంకటేష్**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... ఐసర్ డిసిఎం వ్యాన్లో అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యక్తులను వియ్యం బంజర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం వియ్యం బంజర ఎస్సై కే. వెంకటేష్ తన సిబ్బందితో రింగ్ సెంటర్లో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో డీసీఎం వ్యాన్ ని తనిఖీ చేయగా 11 ఆవులు, 29 గిత్తలను గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తుని నుండి హైదరాబాదులోని ఎర్రగడ్డ ప్రాంతానికి అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న డీసీఎం వ్యాన్ ని మరాఠి శ్రీను గౌడ్, హసనాబాద్ బాలకృష్ణను అదుపులోకి తీసుకుని పంచనామా నిర్వహించి విచారణ చేపట్టారు.

పశువులను పాల్వంచలోని అన్నపూర్ణ గో సంరక్షణ సమితికి రక్షణ నిమిత్తం అప్పగించి డీసీఎం వ్యాన్ ను సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వెంకటేష్, ఎస్సై కే. వెంకటేష్ తెలిపారు.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ప్రభు సేవకులు,విశ్వాసులు

**-యేసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**-కల్వరిలో యేసు ప్రేమను ప్రజలకు చూపిస్తూ నడుచుకోవాలి**

**-పాలేరు నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బీ.వీ.రత్నం**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని పాస్టర్స్ ఫెలోషిప్ నేలకొండపల్లి కమిటీ ఆధ్వర్యంలో కొత్త కొత్తూరు గ్రామం లోని దైవ సేవకురాలు లలితమ్మ చర్చి నుండి మండల కేంద్రంలోని పాస్టర్ ప్రసంగి చర్చి వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని టోపీలు, టీషర్ట్స్,జండాలు చేతబట్టి క్రీస్తు సువార్త సునాధాన్ని చాటుతూ నినాదాలు చేస్తూకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్టర్ ఫెలోషిప్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి వెంకటరత్నం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని చెడు మార్గాన్ని విరిచి నడుసుకోవాలని సూచించారు.క్రీస్తు మరణం ద్వారా సర్వ మానవాళికి పాపక్షమాపణ కలిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు,వివిధ గ్రామాల నుంచి పాస్టర్స్ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయురాలు కొప్పుల విజయలక్ష్మి

**- మండల విద్యాశాఖ అధికారి రామాచారి**





తిరుమలాయపాలెం సూర్య మేజర్ న్యూస్

మార్చి 30 తిరుమలాయపాలెం మండలంలో జాయినింగ్ రిటైర్మెంట్ ఇదే మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న కొప్పుల విజయలక్ష్మి ఉపాధ్యాయురాలను ఆదర్శంగా తీసుకొని సహ తోటి ఉపాధ్యాయులు పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారి రామాచారి తెలిపారు మండల పరిధిలోని కుక్కల తండా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న కొప్పుల విజయలక్ష్మి ప్రధానోపాధ్యాయురాలు ఆమె పనిచేసిన పాఠశాలలో తీర్చి తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందని ఆయన అన్నారు మండలంలో కొన్ని ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేనప్పటికీ ఎంతో క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరై విద్యార్థులను తీర్చిదిద్దటం లో ముందంజలో ఉన్నారని ఆయన అన్నారు అనంతరం ఉపాధ్యాయురాలు కొప్పుల విజయలక్ష్మి గుంతేటి వీరభద్రం దంపతులను ఘనంగా శాలువలతో సన్మానించి సన్మానించారు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు కెసియా జనరల్ సెక్రెటరీ హుస్సేన్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ మండల కమిటీ అధ్యక్షులు కొప్పుల సుదర్శన్ అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మెట్టు వెంకటేశ్వర్లు హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ యూనిట్ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు మండల కమిటీ అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గులగుంట్ల ఎల్లయ్య ప్రముఖ వైద్యులు కేవీ కృష్ణారావు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జర్నలిస్టులు చిర్రా రవి మోటపోతుల బాబురావు, శంకర్ ఉపాధ్యాయులు సతీష్ గుంటి లీల గ్రామ పెద్దలు బానోత్ బద్రి నాయక్ బానోత్ శ్రీను పాండు బానోత్ రామ్ సింగ్ బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

**-జడ్పీ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి**



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం లాంటిదని జడ్పీ డిప్యూటీ సీఈవో బొగ్గుల నాగలక్ష్మి అన్నారు.. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటు హక్కు పై చైతన్యం కల్పించారు.. అనంతరం ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరించాలని సిబ్బందిని ఆదేశించారు.. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులతో పాటు, సామాన్య ప్రజలు అందరూ సి విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదులో తప్పు ఒప్పులను హెల్ప్ లైన్ ను ఉపయోగించి సరి చేసుకోవాలని కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని,ఓటర్ శాతం పెంపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, సూపరిడెంట్ తుమ్మలపల్లి కృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,అంగన్వాడి టీచర్లు, ఐకెపి,గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# క్రైస్తవులకు నామ ఈస్టర్ శుభాకాంక్షలు

## -చెడుపై మంచి విజయమే ఈస్టర్, - ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, మార్చి 30 : సూర్యమేజర్ న్యూస్ః-** క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మానవాళికి పాప విముక్తిని కల్పిస్తూ ఏసు క్రీస్తు తనని తాను త్యాగం చేసుకున్న రోజు గుడ్ ఫ్రైడ్ అయితే..తిరిగి వచ్చిన రోజు ఈస్టర్ ఎంతో పవిత్రమైనదని అన్నారు. దేవుడు తిరిగొచ్చినందుకు ఈస్టర్ ని సందడిగా జరుపుకుంటారని, క్రైస్తవులు ఏసుని నిజమైన దేవుడిగా గుర్తించిన రోజే ఈస్టర్ అన్నారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని చెప్పడమే ఈస్టర్ ఆంతర్యం అన్నారు. ఈ రోజున ప్రార్థనలు చేస్తారు, విందులో పాల్గొంటారు. ఎగ్ రోలింగ్, ఎగ్ ట్యాపింగ్, ఎగ్ డెకొరేషన్ వంటి సాంప్రదాయ ఈస్టర్ గేమ్‌లు ఆడతారని తెలిపారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు, సన్నిహితులకు, స్నేహితులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ప్రేమ, శాంతి, అహింసా మార్గంలో మానవాళి యావత్తూ నడుచుకోవాలని యేసుక్రీస్తు చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.ప్రాణత్యాగం చేసిన క్రీస్తు మూడో రోజే సజీవుడై తిరిగొచ్చిన పవిత్ర దినం ఈస్టర్ అని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందంవెల్లివిరియాలని ప్రార్థిస్తూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అని కొనియాడారు.దేవుని దయతో అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని కోరుకుంటూహ్యాపీ ఈస్టర్ అన్నారు. మీకు ఆనందం , ఆరోగ్యంతో కూడిన ఆశీర్వాదం ఆ దేవుడు అందించాలన్నారు.ఏసు ప్రేమ , త్యాగం గురించి ప్రతిబింబించే సమయం ఇతరులకు సేవ చేయడానికి మీకు స్ఫూర్తినివ్వాలన్నారు.యేసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుత్థానం పొందడానికి సూచికగా ఈస్టర్ ను ఘనంగా జరుపుకుంటారని అన్నారు. యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన సంఘటన అని, మరణం అంతం కాదని పాప విముక్తి కొత్త జీవితానికి ఇది నాంది అనే ఒక ఆశను ప్రజలకు అందిస్తుందని నామ నాగేశ్వరరావు అన్నారు.

# సింగరేణి ప్రెస్ క్లబ్ కు న్యాయవాది వితరణ...

## -మీడియా ప్రజా పక్షమే వహించాలి - న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లిమార్చి30)ప్రెస్ క్లబ్‌కు ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు నగదు వితరణ చేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో సీఎం పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్ చేతుల మీదిగా అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి పాలిక శ్రీనివాస్‌లరు రూ.10వేలను అందజేశారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యులు నూతలపాటి నాగేశ్వరరావు రూ.వేయి వితరణ చేశారు. ఈసందర్భంగా నర్సింగ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మీడియా ఎన్నటికి ప్రజాపక్షమే వహించాలన్నారు. మంచిని తెల్పుతూనే చెడుపై పోరాటం చేస్తేనే జర్నలిస్టుకు గుర్తింపు ఉంటుందన్నారు. భారత రాజ్యాంగానికి నాల్గు స్తంభమైన మీడియా ప్రాముఖ్యత కీలమైనదన్నారు. అన్ని వ్యవస్థలు



సక్రమంగా పని చేయటానికి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా పని చేయాలని కోరారు. మీడియాకు తన వంతు సాయం ఎప్పటికి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, ప్రెస్ క్లబ్ పాలకవర్గ సభ్యులు అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావు, తేళ్ల శ్రీనివాసరావు, కొత్తూరి శ్రీనివాసరావు, చిన్ని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**చింతకాని సూర్య మేజర్ న్యూస్**



చింతకాని మండలం నాగుల వంచ, పందిలపల్లి సబ్ స్టేషన్ 33 కెవి రామాలయం ఫీడర్ నందు శ్రీనివాస్ నగర్ విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ టూ ఏడీఈ రమేష్ తెలిపారు.విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ప్రతి నెల 1 నుంచి 15 వరకు రేషన్ బియ్యం పంపింణి చేయాలి

**సూర్య మేజర్ న్యూస్**



ప్రతి నెల 1 నుంచి 15 వ తేదీ వరకు రేషన్ బియ్యం ను ఆహార భద్రత కార్డు దారులకు ఉచితంగా పంపిణీ చేయాలని డీలర్లకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఎస్ సి,ఏఎఫ్ఎస్ సి,ఏఏపీ కార్డులతో కలిసి ప్రతినెలా 4లక్షల 11 వేల 283 ఫ్యామిలకు గాను 7 లక్షల 280 వేల 271 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని కార్డు దారులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

# మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం....

**ఖమ్మం, మార్చి 30:సూర్య మేజర్ న్యూస్**

మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చేతన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 1,50,000 రూపాయల విలువ గల రివర్స్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను చేతన ఫౌండేషన్ అధ్యక్షుడు వెనిగళ్ల అనిల్ కుమార్, దొడ్డ శీతా రామయ్య శనివారం ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు పూర్వ విద్యార్థి సంఘ నాయకులు ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు



# నిరుపేదకు నిత్యవసర సరుకులు పంపిణీ





**వైరా సూర్యమేజర్ న్యూస్ః-** రంజాన్ మాసం పురస్కరించుకొని బ్రాహ్మణ పల్లి నివాసి షేక్. ఇబ్రహీం ఆర్థికంగా వెనుకబడిన పేద ముస్లిం కుటుంబానికి చెందిన దివ్యాం గునకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడమైనదని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. లయన్ సంక శ్రీనివాసరావు సరస్వతి గార్ల పెళ్లిరోజును పురస్కరించుకొని హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అయినదని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు కట్ల సురేష్, తాడికొండ రాము, రాయపూడి నారాయణ సంక శ్రీనివాసరావు సరస్వతి ,వెలిశెట్టి రవి, మెహబూబీ సాయి, జున్ను, పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మార్చి 30)రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా కారే పల్లిలోని జామే మసీద్‌లో ముస్లిం సోదరులకు కారే పల్లి ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ గంగరబోయిన యాదగిరి శనివారం పండ్లను అందజేశారు. జామే మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మున్నీరుద్దీన్‌కు అరటిపండ్లు, ఖర్జూరాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు దూదిపాళ్ల భాస్కర్‌రావు, గంగరబోయిన సాయిపుర్ణ, చిన్ని ప్రవీణ్, మసీద్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ షఫీ, కార్యదర్శి ఎండీ, యాకూబ్ అలీ, సభ్యులు మతీన్, తాజుద్దీన్ తదితరులు పాల్గన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు స్టేట్ బ్యాంకు వితరణ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి( కారేపల్లి మార్చి30) మండలంనో పాఠశాలలకు సామాజిక బాధ్యతలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు కావల్సిన సామాగ్రిని వితరణ చేశారు. శనివారం ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ జీ.విజయ్‌కుమార్, చీఫ్ మేనేజర్ రబవరన్ లు గేటుపోలంపల్లితండా, భాగ్యనగర్‌తండా, ఉసిరికాయలపల్లి, గుట్టకిందిగుంపు పాఠశాలలకు ప్యూరిఫైడ్ వాటర్ పిల్టర్, కంప్యూటర్ సిస్టమ్,విద్యార్ధులకు బెంచీలు, టేబుల్స్, కుర్చీలు, టేబుల్స్, బుక్‌రాక్స్ ను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించటానికి ఎస్బీఐ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి మేనేజర్ గౌరవశుక్ల, డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్‌రావు, సిబ్బంది నాగేంద్ర, హెచ్‌ఎం రాంబాబు, జీపీ కార్యదర్శులు వాంకుడోత్ రవికుమార్, సురేష్, మాజీ సర్పంచ్‌లు దారావత్ భద్రునాయక్, బానోత్ బస్సీలాల్, ఎట్టి రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ బానోత్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.